Regd No. N. 45 / M, 3813

గోలు
ఉద్యోగుల నిమిత్తము
వెల రూ అణాలు.
౫ యో సా ఖ్య న ము
వెల ౪ అణాలు
గోలకొండ పత్రికాలయం.

గోలకొండ పత్రిక

హిందువుల
విడివిడి
మరల అచ్చుకాదు.
వెల రూ. ౧ మాత్రమే.
గోలకొండ పత్రికాలయం

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౫ ● హైదరాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౫ స్వభాను జ్యేష్ఠ బ॥ ౧౦ ... ౧౯౪౩ ... గురువారము ● సంచిక ౧౬

యుద్ధరంగము లన్నిటిలోను స్తబ్ధత

అమెరికనులు, బ్రిటీషువారు ముం దెక్కడ దెబ్బ వేసెదరు?

మన్నీ ఈసారికూడా ఏయుద్ధరంగంలోగాని చెప్పదగినపోరాటము లేవీ లేవు. రష్యాలో మాత్రము చిన్నచిన్న పోరాటములు జరుగుచున్నవి. తక్కినరంగములలో విమానాల దాడులు మాత్రమే జరుగుచున్నవి. కాని పోరాటములు జరుగుచున్నట్లు వార్తలు లేవు.

రష్యా

రష్యాలో యెత్తుమీద పెద్దపోరాటము ఏదియు లేక స్తబ్ధముగానే యున్నది. పోయినమూడు నెలలనుండి ఇట్లే యున్నది. ఈకాలములో రష్యనులు జర్మనుల టాంకులను ముందుకుసాగకుండ చేయుటకు వెనుకలగు ... ప్రయత్నములు చేయుచుండిరి. "రెడుస్టార్" అను రష్యనుపత్రిక యొక్క జానా ... లేదినాటి సంపాదకీయములో రష్యనులు ఇప్పుడు యుద్ధరంగములయందున్న స్తబ్ధతనుచూచి రష్యనులరక్షణవ్యవస్థల పటుత్వము పూర్వముకంటె హెచ్చినదనియు ... జర్మనులు ఎంతగొప్ప దెబ్బతీసియున్నను ఇప్పటికినికూడ చిక్కులు పెట్టగలదనియు హెచ్చరిక చేయబడినది.

ఇంకఅసలు చిన్నవైనను కొన్నిగాపోరాటముల లోని ముఖ్యాంశములను పేర్కొనెదము. సేవాస్కప్రదేశమందు ఒకజర్మనుదళమును ఛిన్నాభిన్నము చేసిరి. మాస్కోవంగమునను ఓరెల్ కు ఈశాన్యమునను, ఉత్తరమునను, బెల్గొరాడ్ సమీపమునను రష్యనుసేనలు జర్మనుసేనాశ్రేణులను భేదించినవి. రాస్టొవ్ డాన్ ప్రదేశమందు ఒకజర్మను సేనావశము నాశముచేయబడినది. జాలస్సియాప ... ములోను, లెనిన్గ్రాడురంగములో కారేలియా పైపున రెండుజర్మనుదళములు నాశముచేయబడినవి. కాలినిన్ పైపున రష్యనులు ఇటీవలనే పట్టుకొన్న ఒకజనివాసస్థానమును తిరిగిపట్టుకొనుటకు యత్నించిన జర్మనుసేనాదళము రష్యనులపట్లగొప్పనష్టము ననుభవించి వెనుకకు పారిపోవలసివచ్చెను. ... ప్రదేశములో రష్యను ... ములున్న ఒకజర్మనుసైనికస్థానముపైబడి అక్కడి ఆయుధసామగ్రిని ధ్వంసముచేసినారు.

ఫిన్లాండుసముద్రములో నొక జర్మనుసైనికు ... రష్యనువిమానాలు ముంచివేసినవి. ... నల్లసముద్రంలో ఒకజర్మను జలాంతర్గామిని రష్యనువైమానికులు ముంచివేసిరి.

రష్యనుల విమానాల దాడులు కాలక్రమముగా జరుగుచునేయున్నవి. ... జర్మనుల విమానస్థానాలపై ... దాడిచేసినవి.

రష్యనుపత్రికలలో బ్రిటీషువారును, అమెరికావారును తొందరగా యూరోపుఖండమునపై దండయాత్రను ప్రారంభించి రెండవయుద్ధరంగమును ప్రారంభించవలెనను ఆకాంక్ష ప్రస్ఫుటముగా వెలిబుచ్చబడుచున్నది.

బ్రిటీషు, అమెరికనుసేనలు ఎక్కడ దెబ్బతీయును?

బ్రిటీషుసేనలును, అమెరికనుసేనలును కలిసి ఈసారి ఎక్కడదెబ్బతీయునను విషయమును గురించి అనేకములైన ఊహలు జర్మనులు, ఇటాలియనులు, ... తెలుపుచున్నవి. ... తూర్పుకొసనునుండు ... ఇటాలియను ప్రజలు ... ముంబు బ్రిటీషువిమానసేనలు ... జర్మనుసేనలుకూడ పంపబడియున్నవి. ఆస్ట్రేలియాలో బ్రిటీషువిమానాలదెబ్బలకు ధ్వంస

మునైన యంత్రశాలలను మరలసరిచేయుటకు హిట్లరు ... పట్టుకొనిన ౧౦౦,౦౦౦లక్షల ... చేయించవలెనని యున్నాడట. ఫ్రాన్సుపశ్చిమభాగమున సముద్రతీరములయందు దుర్గములు నిర్మించబడుచున్నవి. ఇప్పుడు జర్మనీలో పరిశ్రమలనియములున్నచోట్లను, ఇటలీలోనాలుగు విమానాల మూలస్థానములమీదను బ్రిటీషువిమానాలును అమెరికనువిమానాలును కలిసి చేయుచున్న తీవ్రములైన దాడులు తామువ్వరలో ... దండయాత్రకు గాను అవకాశములను కల్పించుటకొరకేనని జర్మనులనుచున్నారు.

బ్రిటీషువారును, అమెరికనులును మొదట సార్డీనియా, సిసిలీ, క్రీటులను పట్టుకొని, అక్కడినుండి గ్రీసుపైకిని బాల్కనుప్రాంతదేశములమీదికిని పోవచ్చునని ఒకపత్రిక అనుచున్నది. మొదట ఇటలీని ఆక్రమించి, ఇటలీమీదుగా యూరపుఖండములోకి బ్రిటీషుసేనలును అమెరికాసేనలును పోవచ్చునని యింకొకపత్రిక అనుచున్నది. మొదట డొడికనీసు దీవులను పెర్షియా మీదుగావచ్చి పట్టుకొందురని జర్మనుకేంద్రియోలో తర్కీలో ... దినమాట చెప్పబడినది. యూరపుదక్షిణభాగము మీద దండయాత్రకై బ్రిటీషువారును అమెరికనులును ఉత్తరఆఫ్రికాలోను సమీపప్రాచ్యమందును ఏర్పాటులనుపూర్తిచేసినారని రోమునగరపు పత్రికలు అనుచున్నవి. ఫ్రాన్సులో దక్షిణభాగము మధ్యధరాసముద్రము, రివెరియాసముద్రతీర ప్రదేశము బ్రిటీషు, అమెరికనుసేనలు దిగవచ్చునని ఆర్జియన్సు ... ప్రకటించినది.

బ్రిటీషువారిపై జర్మను విమానాలు

ఈమధ్య రెండుమూడు వారములనుంచి బ్రిటనుపైజర్మను విమానాలదాడులు అంతకుపూర్వముకంటె తీవ్రతరముగ జరుగుచున్నవి. జూను౨౦ తేదిన బ్రిటనులో ఈశాన్యతీరమున నొకపట్టణముపై గొప్పజర్మను విమానాలదాడి ఒకటి జరిగినది. అనేకులు ... చనిపోయినట్లు చెప్పబడినది.

హైదరాబాదు(దక్కన్) కాచిగూడ ఆర్య సమాజమందిరపు ఎన్నికలు జూలై ౨ శుక్రవారము నాడు సాయంకాలం ... సమాజ మందిరములో ... గారి అధ్యక్షతన జరుగును.

... ...

హైదరాబాదు రేడియో

తెనుగు కార్యక్రమము

హైదరాబాదు రేడియోలో ... శనివారం ... సాయంకాలము ... నుండి ... వరకు తెనుగుకార్యక్రమము జరుగును. ... "తెనుగుభాష"ను గురించి శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు ఉపన్యసింతురు.

... ...

విధవా వివాహము

చేరూకా గౌలీపురంలోవుండే శ్రీమాఢా పుత్తూరు నరసింహాచార్యులుగారు స్వభాను సం॥ చైత్ర బ॥ ౨ శుక్రవారందినాన విధవయగు తన కుమార్తెను వరబంధువులైన ముడుంబ శ్రీనివాసాచార్యులకిచ్చి వింజాపురంలో వివాహము జరిపిరి. యిందులో సముద్రాల ప్రసన్న రాఘవాచార్యుల కొమారుడగు శఠగోపాచార్యులు శ్రీవైష్ణవసంఘ సహాయకార్యదర్శి ... పీటలపైనకూర్చుని ... జరిపిరి. కొయ్యోడ వెంకటకృష్ణమాచార్యుల కుమారుడు రామాచార్యులు మంభాల శేషాద్రి వెంకటాచార్యులు యింకాకొందరు స్వబంధువులు కూడ కలిసియుండిరి. యీకార్యమువలన సమస్త శ్రీవైష్ణవులలో అక్కడక్కడ సాంప్రదాయము కలిగి కలదలకు వృద్ధిపొందుచుండుటచే కొందరు శ్రీవైష్ణవులు దీనివిషయమును ససాక్ష్యముగా నిరూపించమని నన్ను కోరుటచే యీజ్యేష్ఠ బ॥ ౫ మంగళవారంనాడు చిక్కడపల్లిలో ... సభలో జరిగిన శ్రీవైష్ణవసభాసంఘ వైదికయుమునందును ససాక్ష్యముగా నిరూపించినాను. యీసభ ... మును వైదికులు తెల్పరదిరని రాలేదు. సుమారు యేభైమంది శ్రీవైష్ణవులుండె సభతో నిందితులనని నిరూపించినప్పుడు యెవరును ప్రతికూలముగా మాట్లాడియుండలేదు. యీకార్యము యితర స్వజాతీయ వరబంధు శ్రీవైష్ణవులకు పద్ధతి లేదనుటను యీపత్రికా మూలమున తెలియజేయుచున్నాను.

ఇట్లు,
పరాంకుశం పెరుమాళ్లాచార్యులు,
శ్రీవైష్ణవసంఘ ... కార్యదర్శి.

గోలకొండపత్రిక

స్వభాను సం॥ర జ్యేష్ఠ బ॥ ౧౪ గురువారము

మాల్గుజారీశ్రద్ధ

నిజాము నెల హైదరాబాదుసమాచారమను ప్రభుత్వ సమాచారపత్రికలో "వ్యవసాయదారులపై మాల్గుజారీశాఖవారి శ్రద్ధ" అను శీర్షికతో రెండు విషయాలు తెలిపినారు. (౧) తరీ ధారాలు-కారాయతీహక్కులు (౨) జాగీర్లలో రైతులస్థితి. మొదటిదానిని గురించి యిట్లు వ్రాసినారు.

"ప్రభుత్వమువారిచే నియమింపబడిన జిరాయితీకమిటీవారు తమ నివేదికతోపాటు ఒక జిరాయితీని గురించిన ఒక చిత్తుచట్టమును తయారుచేసి పంపిరి. ఈబిల్లు చట్టమైనపుడు జిరాయితీదార్ల స్థితిని చాలవరకు బాగుపరచునని ఆశింపబడెను. శ్రీనిజాంరాష్ట్రములో తరీ ధారాలు చాల అధికముగ ఉన్నవని షికాయతు లుండుటచేత గౌరవనీయులైన మాల్గుజారీ మంత్రి అధ్యక్షతక్రింద ఈ విషయమై అన్నివిధముల పరీక్షించి ఒక నివేదికను దాఖలు చేయుటకు ప్రభుత్వమువారు ఒక డిపార్టుమెంటు సంఘమును నియమించిరి. ఈవిషయమున శ్రద్ధగలవారి వద్దనుండి వ్రాతలోను నోటితోను, సాక్ష్యములను కమిటీవారు వసూలు చేసిరి."

ఇందలిభాష తెలుగుకాదు [illegible]. భావమెట్లున్నా అందలిభావము ఇంచుమించు అర్థమగుచున్నది. ఈ రాష్ట్రములో "తరీ ధారాలు" అనగా మాగాణిభూమి పన్నులు చాలా అధికముగా ఉన్నవని ప్రజలు వాపోయినదిసత్యమే. ఈవిషయమై మేము ఒకసంవత్సరము క్రిందట రైతుల అనుభవాలు లెక్కల పట్టీలతో సహా ప్రకటించి యుంటిమి. ఇప్పుడీ హైదరాబాదుసమాచార పత్రికావార్తవలన ప్రభుత్వమువారొక విచారణసమితి నేర్పాటుచేసిరనియు వారు ఈవిషయమున శ్రద్ధగలవారెవరో పరిశీలించి వారినుండి వ్రాతతోను "నోటితోను" సాక్ష్యములను తీసుకొనిరని తెలియుచున్నది. పత్రికాధిపతులను, ముఖ్య వ్యవసాయకులను, నాయకులను మున్నగువారిని ఈసమితివారు పిలిపించియుంటారు. కాని యీసంగతి పత్రికలో ఇంతవరకు రాలేదు. ఎట్లయితేనేమి మాపత్రికలో సుమారు రెండుమాసాలవరకు అత్యధికమగు తరీ పన్నులను గురించి తరీసేద్యమువలన కలుగు [illegible] నష్టమును గురించియు రైతుల [illegible] యాలను ప్రకటించియుంటిమి. [illegible] వ్యాసముల నన్నింటిని ఈసమితివారు తెప్పించుకొని తమనోటి సాక్ష్యములో కాకున్న వ్రాతసాక్ష్యములో దాఖల్ చేసికొనియుంటారు. మేము ఆదినుండియు తెలంగానా రైతుల దుస్థితికిమూలకారణము తరీసేద్యమేఅని చెప్పుచూ వచ్చినాము. తరీసేద్యము చేయకపోతే మిక్కుటమైన పన్నులు నెత్తినపడవు. "తైబందీ" గిర్దావరు "షరాలు" "బిలా వజేసవా జాంచ్" మున్నగునవి వాటివెంటనే [illegible]. తరీసేద్యముచేస్తే ఎరువులు [illegible] వాటికేసరిపోవును. పనులన్నీ వాటికే [illegible]. [illegible] వాటికే కూలి, తడవు, మోటు, [illegible] అన్నియు సరిపోవును. ఇక మెట్టపంటలను [illegible] వారికి అవకాశమే దొరకదు. తరీ సంబంధములో నున్నట్టి [illegible] మరిదేనికిన్నీ లేవు. అందుచేత తెలంగానారైతులు పటేలు పట్వారీలనుండి మొదలుకొని గిర్దావరు పేష్కారు తహసీల్దారువరకు దాసానుదాసులైయుందురు. అనంతా గొల్ల వేషము కథంత పెద్దదిగానున్నది. వారి అవస్థలు, వారు చెల్లించవలసిన నేముదుఫులు, జమాబందీ మురాఫాలు, షరాలుగిరాలు అవన్నీ అందరికిన్నీ బాగా తెలుసును. ఇప్పటికైనా ప్రభుత్వానికి కనికరంకలిగింది. త్వరలో తరీపన్నులు తగ్గింపబడునని ఆశించుచున్నాము. ఒక్కొక్క జిల్లాలో ఒక రేటు, ఒక్కొక్క జాగీరులో ఒక రేటు కలవు. వీనిని తొలగించి నీటిపన్ను ఏర్పాటుచేసిన రైతులుబాగుపడుదురు. పటేలు పట్వారీలకు గిర్దావర్లకు రైతులు దాసానుదాసులై యుందురు. నవ్యాప నవ్యయములనుండి అనగా కచ్చేరీఖర్చులు, ఉల్లాకర్చులు, లంచాలు ఇవన్నింటినుండి రైతులు రక్షింపబడుదురు.

రెండవ విషయమును గూర్చి హైదరాబాదు సమాచారము ఇట్లు వ్రాయుచున్నది.

"జాగీరీ పరిపాలనతో సమాన్యమగ జాగీరు పరిపాలనమును తీసికొనురావలెనని ప్రభుత్వమువారు అభిప్రాయపడి యున్నారు. ఇందు కొరకు ప్రభుత్వమువారు జాగీర్లలో పైమాయిషు, బందోబస్తు పనులను ప్రవేశపెట్టి, ఆ ప్రదేశములలో భూమిశిస్తు పట్టాహక్కులు మంజూరు చేయుదురు."

ఈసంస్కరణలు చాలా తొందరగా కావలెను. చాలామంది జాగీర్దారులు తమ జాగీర్లు ఏగ్రహచారంచేతనైనా జప్తిఅయితే వారికి పట్టాభూములైన వేనవేలు యెకరాలుంటే క్షేమంగా ఉంటుందని తమచేతులలోని పటేలు పట్వారీలతో ఏటేట పొలాలను సేరీభూములని వ్రాయించి యుంచుదురు. కొన్నేండ్లను రైతులను వెళ్ళగొట్టుదురు ఇట్టివి నేటికిని జరుగుచున్నవి. అనేక జాగీర్లలో పతకదారులకు స్థిరత్వము లేదు. ఏటేట దొరనాటికి కోపమువచ్చినప్పుడంతా పతకదారులు మారుచుందురు. ఈ అన్యాయమును వెంటనే తొలగింపవలెను. "చిన్న జాగీర్లలో ప్రభుత్వమువారు జాగీరు నిర్వాహణకార్యక్రమములో స్వయముగనే ప్రవర్తింతురు" అని ఒక వాక్యము వ్రాసినారు. దీనిభావమేమో స్పష్టముగా వ్రాయవలెను. చిన్నచిన్న జాగీర్దారులను [illegible] ఇవ్వనున్నారా? ఈ విషయమున్ను వివరించితే బాగుంటుంది.

"చిన్నచిన్న [illegible] పరిపాలనములో జాగీర్దారులను, ప్రభుత్వము వారికిని కష్టము చేసినారు. మాల్గుజారీశాఖ [illegible] [illegible] [illegible] ప్రజాళిక [illegible]"

ఈవాక్యాలుకూడా సరిగా అర్థమగుటలేదు. చిన్నచిన్న [illegible] యేమి? [illegible] తెల్లగును. [illegible] యేమి? ఇవన్నీ స్పష్టము చేయవలెను.

ప్రభుత్వమువారు [illegible] వైశల్యములు [illegible] మగునట్టివి. వారు రైతులకు [illegible] ప్రకటన [illegible] ముల [illegible]. ఇ[illegible] ప్రాత [illegible] క్రింది గ్రామముల [illegible] ను బంగాల్ పన్నుగా మార్చియుండిరి. ఇప్పుడు తరీపన్నులను తగ్గింపనున్నా రను మాటవిని తెలంగానా రైతులు విని [illegible] పొందగలరు. అనేక జాగీర్లలో [illegible] చాలా సంతోషించగలరు. [illegible] మేము మన [illegible] చుచున్నాము.

ఆంధ్రమహాసభకు ఆంధ్రభాషాభివృద్ధిపై శ్రద్ధ

ఆంధ్రప్రాంతీయ హిందూమహాసభకు అంకురము

డాక్టరు రంగాచార్యులుగారి అధ్యక్షోపన్యాసము

ఈజూను ౨౭తేది సాయంకాలము సికింద్రాబాదుసమీపమున సోమలగూడలో గోశాలయందు వేసిన పెద్దపందిరిలో సమావేశమైన హైదరాబాదు నగరాంధ్రప్రాంతీయ ప్రథమహిందూ మహాసభకు అధ్యక్షతవహించి డాక్టర్ రంగాచార్యులుగారిచ్చిన అధ్యక్షోపన్యాసమునందు ఈమహాసభయొక్క ఉద్దేశ్యములు, ఆశయములపద్ధతులను నిర్వచించుచు "ఈసభ యాంధ్రప్రాంతీయ హిందూసభయైనప్పటికి, రాష్ట్రీయాంధ్రేతరహిందువులతోను, హిందూదేశముతోను సంబంధమువదలుకొనజాలదు...హిందూదేశము ప్రపంచపరిస్థితులతో సంబంధముకలిగి యున్నది. కాబట్టి యీసభయందు ప్రపంచవిషయములుకొన్ని చర్చించుట యప్రస్తుతము కాదని తలంచుచున్నాను. హిందూప్రజా మండలియొక్క యాశయములయందు కేవలము రాజకీయ ప్రబోధమే గాక హిందూధార్మికమతాభివృద్ధి ప్రయత్నములుకూడ యిమిడియున్నవి. ఆసేతుహిమాచలపర్యంతము పూర్వపశ్చిమసముద్రాంతర భూభాగము హిందూదేశము, యిందు తరతరములనుండి నివసించు [illegible] హిందూవులు, హైందవేతరులచే హిందువనిపించుకొనుటయే హిందుత్వము. హిందుత్వము జాతిధర్మము. ఈజాతిపైననే హిందూదేశముయొక్క రాజకీయమతధర్మము లాధారపడి యున్నవి...హిందూశబ్దము మతమునకు సంబంధించినది కాదు. అతిజాతిసున్నతము వశిష్టాద్వైతము, ద్వైతము, బౌద్ధము, జైనము, శైవము, చార్వాకము, కాణాదము మొదలగునవి మతములు, ఏకన్మతావలంబులందరు హిందువులే...హిందూజాతి గౌరవము వీరందరియొక్క ఐకమత్యముపై ఆధారపడి యున్నది"

పిమ్మట డాక్టరురంగాచార్యులవారు సాంఘికాచారములు ప్రజాహితమునకేర్పడినవని తలంచుచో అవికాలానుసారముగ మార్పుచెందవలసియుండుననుచు, బాలికావివాహము, అస్పృశ్యతాదోషములు మున్నగునవి యుండకూడదని చెప్పిరి.

"హిందూదేశములో వర్ణాశ్రమవ్యత్యాసములచే దేశానర్థములు యేర్పడినవని కొందరి అభిప్రాయమును విమర్శించుచు అధ్యక్షులవారు "ప్రాపంచిక ధర్మావలంబనమునందు శక్తి సామర్థ్యముల భేదములచే వర్ణాశ్రమము లేర్పడినవి....బ్రాహ్మణనియమములననుసరింపనివారు బ్రాహ్మణులు కాజాలరు. విశ్వామిత్రుడు తపశ్శక్తిచే బ్రహ్మర్షియయ్యెను. అస్పృశ్యులైన యాళ్వారులు కూడ తమదివ్యశక్తిప్రభావములవెల్లడించి వైష్ణవుల కర్చనీయులైరి. ఇట్టిసందర్భములతో వేదోక్తములైన చాతుర్వర్ణ్యము నిలిచియున్నది, ఆనోన్యాకలహములనువదలి మనుజులు తమ విజ్ఞానముకొలది [illegible] సంఘమునందు గౌరవము [illegible]. వర్ణాశ్రమములతోడు మన పూర్వీకులు [illegible] నియమించినారు [illegible]... బాల్యమున విద్యాభ్యాసము, యౌవనమున ప్రాపంచిక [illegible], వార్ధకమున తపస్సు [illegible] యోగాభ్యాసముచే శరీరమునుత్యజించుట మొదలగు [illegible] ఆశ్రమములయందు యౌవనమందే [illegible] నియమించిరి" అని చెప్పిరి.

కాని "వర్ణాశ్రమముల [illegible] కాలమున [illegible]" అని రంగాచార్యులుగారు [illegible]:

"[illegible] జాతిలో [illegible] మన [illegible] భారతీయ [illegible]...

[illegible] అన్యోన్యసంబంధమ్యాతి గలిగినది. వైదికశాసనవిరుద్ధములను అసంఖ్యాకములయినపలములు హైచ్చి అవి ఆత్మీయాభివృద్ధికోరుచు అన్యసంఘవిరోధము నరించుటచేతనే దేశానర్థమేర్పడినది" అనిచెప్పిరి.

పిమ్మట అధ్యక్షులవారు ఈకథనముగ కులము లచీలికవల్లకలిగిన అనర్థములలో "ముఖ్యమైన అస్పృశ్యతాదోషమును గురించి విస్తరముగా చర్చించిరి.

మహమ్మదీయులు, ఫార్సీలు, పఠాణులు మున్నగుఅన్యమతస్థులైన విదేశీయులుకూడ ప్రభుత్వాధికారస్థానగతులై స్పృశ్యత్వమును పొందినారనియు, మొదటమొదట విదేశయాత్రచే అస్పృశ్యతనుపాత్రులుగచేయబడిన హిందువులు గొప్పగొప్ప అధికారములలో చేరుచుండుటచూచి వారల అస్పృశ్యతనుకూడ తొలగించినారనియు, కాని హిందూజాతియం దస్పృశ్యులుగా ఎంచబడినయొక [illegible]గ వారినిమాత్రము బుద్ధిజాడ్యముతో న్యాయమైన శ్రోత్రియులు ఇంకను అస్పృశ్యులుగనే భావించుచుండుట హిందూసంఘ దుస్థితికి కారణమైనదనియు, యీ అస్పృశ్యులు భారతదేశములో జన్మించి హిందువులు పూజించు దేవతలను పూజించుచు, వారలకు మతిశ్రద్ధసేవ చేయుచున్నను, శ్రోత్రియులు వారలను తమగ్రామాలనుమారుముగనుంచి నలుగురు వాడుకొను బావులనుండి వారలను నీటినైనను స్వీకరించనీయక, వారలను దేవాలయములలోకి రానీయక అవమానించుచుండుటవల్లను, ఈఅస్పృశ్యులు దరిద్రులైనందువల్లను, కొందరస్పృశ్యులు అన్యమతములను స్వీకరించినారని అధ్యక్షులవారు చెప్పిరి. ఈవిధముగు అనాదరణకారణముచే తూర్పుబంగాళా దేశమునందు హైందవేతరులుగ చెన్నబడి యస్పృశ్యత యంటిన బౌద్ధులు మహమ్మదీయమతస్వీకార మొనరించినకతమున నేడు హిందువులసంఖ్య సగముకంటె క్షీణించినది. గాంధారదేశము అఫ్ఘనిస్థాన్ నామముధరించి హిందూదేశమునుండి ఖండితాంగమై మహమ్మదీయరాజ్యమై హిందుత్వమే కోల్పోయినది. హిందూదేశశరీరమునుండి యింకను కొన్నియంగములను ఛేదించుటకు ప్రబల ప్రయత్నములు జరుగుచున్నవి. "ఇట్టి యంగచ్ఛేదముజెంది వికలాంగమైన భారతదేశమువంటు శత్రుసముద్రమధ్య భూభాగమునందు [illegible] లేక ధనస్థైర్యములు [illegible] సహాయముచేత హిందూదేశముయొక్క యంగసౌష్ఠవమునిల్పగలరో మనభారతీయులు?" అస్పృశ్యులననేల? గ్రామ్యాదేశ చేతను, ఉద్యోగ గౌరవాపేక్షచేతను సజాతిహిందువులే కొందరన్యమతావలంబులయిరి, చివిననుగా తొలుతకొన్ని లక్షలమందియున్నను మహమ్మదీయులు ఇప్పుడు కోట్లసంఖ్యయందుండిరి. క్రైస్తవ మతస్థులుకూడ ఇటులే అసంఖ్యాకులైరి.

"మతాచార్యులు తమతమప్రబోధము చేయునపుడు ప్రబలప్రచారముచేసి స్వీకారమునకనువుగంచి మతాంతరస్థుల నుద్ధరించిరి. వారల ఆదర్శము ననుసరింపవలెనని అధ్యక్షులవారు సూచించిరి. కేవలము అన్యమతస్థులను మనమతస్వీకారముకొఱకు ప్రబోధించుటమాత్రమే చాలదు. కాని ఆర్థిక సాంఘిక దుస్థితులవలన యన్యమతస్వీకార మొనరించిన మనదేశీయులను [illegible] స్వమతావలంబులనుగ [illegible] సంఘమునందు [illegible] మేలుకొనవలెను."

పరదేశాలలో హిందువులయొక్క యనుభూతి

సముద్రాంతర దేశములయందున్న హిందువుల కష్టసుఖములను విచారించుట ఆవశ్యకమైనవిషయమనుచు అధ్యక్షులవారు దక్షిణాఫ్రికాలో యూనియన్ గవర్నమెంటువారు నటాల్, ట్రాన్స్‌వాల్ మొదలగు ప్రాంతములందు [illegible] హిందూదేశీయులు భూములు కొనరాదని [illegible] శాసనము అన్యాయమనియు, ఈశాసనము రద్దుచేయవలెననియు, దక్షిణాఫ్రికాలోని హిందూదేశీయులు సంఘీభావముతో [illegible] వారికి ప్రపంచములోని హిందువులెల్లరు తోడ్పడవలెననియు చెప్పిరి. [illegible] అజంతా, హంపి, సోమనాథపురముల ప్రశస్తి, భారతీయ విద్యామహత్త్వమును, నాటి [illegible] వ్యాస, వాల్మీకి, నన్నయ తిక్కనాదుల విద్యామహత్త్వమును, అజంతా, హంపి, సోమనాథపురముల ప్రశస్తి, భాస్కరాచార్యుల తీవ్రప్రతిభాఖ్యాతిని, విదేశములతో నౌకావ్యాపారమునందు గొప్పతనమును చరిత్రకిచ్చిన ప్రాచీన హిందూదేశ నాగరికతను పునరుద్ధరించవలెనని అధ్యక్షులవారనిరి.

ఆంధ్రుల పతనము

కృష్ణదేవరాయలకాలములో ఆంధ్రరాజ్యము తూర్పున కటకపురి, బంగాళా ఖాతమువరకును, ఉత్తరపశ్చిమములయందు గుల్బర్గా, రాయచూరు బీజాపూరులవరకును, దక్షిణమున సముద్రతీరమువరకును వ్యాపించియుండినది. మహమ్మదీయులు కృష్ణానదినిదాటినతర్వాత ఆంధ్రుల ఔన్నత్యము సగమునశించెను. ఆంగ్లేయులు మదరాసు నాక్రమించినతర్వాత ఆంధ్రులు రాష్ట్రమునుకూడ కోల్పోయి నామమాత్రావశిష్టులైరి. మొత్తముంగ౧౪ లక్షలజనసంఖ్యగల నిజాంరాష్ట్రములో [illegible] లక్షలు ఆంధ్రులు, [illegible] లక్షలు మహారాష్ట్రులు, [illegible] లక్షలు కర్ణాటకులు, ౧౫ లక్షలు మహమ్మదీయులు అనిచెప్పి అధ్యక్షులవారు సగముకంటె ఎక్కువ యాంధ్రులుగల యీరాజ్యము తెలుగు రాజ్యమనిరి. రాజులు మారవచ్చునుగాని, రాజ్యము ప్రజాసంస్థ యనిరి.

నిజామాంధ్రుల విద్య

నిజాంరాష్ట్రాంధ్రులకు తెలుగుభాషలో విద్య నేర్చుకొనుటకు సౌకర్యములు లేనిప్రకారమును అధ్యక్షులవారు వివరణచేసి బహుప్రజాభాషయగు తెలుగు ప్రజలభాషయందు [illegible] ప్రభుత్వమువారు దేశభాషనేర్పుట ధర్మము గాని, ప్రజలు రాజభాషావలంబించి శాసనబద్ధులగుట న్యాయముకాదనిరి. హైదరాబాదు సంస్థానమునందు ఉర్దు ప్రధానభాషయగుటచేత ఆంధ్రులు, మహారాష్ట్రులు, కర్ణాటకులలో కొందరు ఉర్దులో గొప్పపండితులై మాతృభాషలో అక్షరజ్ఞానమైన నులేకుండనున్నారనియు ఉర్దుపత్రికలను, ఉర్దు సినీమాలను, ఉర్దుఉపన్యాసములనుమాత్రమే సేవించుచు స్వభాషలలో పుడితులయొక్క [illegible] మున్నారనియు వారుచెప్పిరి. హిందువులలో విద్యావంతులసంఖ్యలో అభివృద్ధి లేకపోయినదనిరి. విద్యాభ్యాసము హిందూబాలికలసంఖ్య తగ్గిపోయినదనిరి. ఇపుడు కొన్నినిజాంరాష్ట్రప్రజలకు మదరాసువిశ్వవిద్యాలయముతో నుండే [illegible] సంబంధము ౧౯౪౨సంవత్సరముతో ప్రస్తుతము ఆంధ్రదేశములో విద్యనేర్పుచుండే బళ్ళలోకూడ ప్రధానభాష ఉర్దువలెనను శాసనముచే తెగిపోవుచున్నదనియు, దానివల్ల నిజాంరాష్ట్రప్రజలు కూపస్థమండూకముల స్థితికి రాగలరనియు ఆక్షేపించిరి. విద్యాభ్యాసమునందు ఎవరికివారల మాతృభాషలలో విద్య నేర్పవలెననిరి. మాతృభాషయగు తెలుగునకు రాజపోషణ కలుగుటకు ఆంధ్రులు ప్రభుత్వమువారినివిధమునకు హెచ్చరించుటకుపూని చేయవలెననిరి.

గ్రామాల స్థితి

నిజాంరాష్ట్ర గ్రామములలో ప్రజలు నీటివసతి, ఆరోగ్యవంతములైన గృహములు, బాటలు, వైద్యసహాయము మున్నగు సౌకర్యములేక బాధలను పడుచున్నారు. హిందూనామములుగల గ్రామములకు మహమ్మదీయ నామములను కల్పించబడుచున్నవనియు, అట్లు జరుగరాదనియు చెప్పిరి. క్షయరోగులను కుష్ఠరోగులను గ్రామపట్టణములకు దూరముగ నివాసములో నుంచు శాసనములు చేయవలెననిరి. క్షయనివారణకై ఆరోగ్యశాఖవారి శ్రద్ధ యెక్కువగా అవసరమనిరి.

ధర్మరక్షణ సైన్యము

హిందూదేశమునందు నేడు దుష్టులు నిరపరాధులను నిర్జించుట, స్త్రీలనవమానించుట, ఇండ్లను నిప్పంటించుట మున్నగు దౌర్జన్యములు చేయుచున్నారనియు, వారలను శిక్షింపజేయుటకు హిందూప్రజామండలివారేర్పరచిన ధర్మరక్షక సైన్యములో ఆంధ్రహిందువులందరును సభ్యులై పనిచేయవలెను.

గోరక్షణశాలలు

ధనవంతులగు హిందువులు గోరక్షణశాలలను స్థాపించి ప్రాణపరిత్యాగమునకు సన్నద్ధము చేయబడిన గోవులను కాచికోషింపవలెను.

ఆంధ్రస్త్రీలు

స్త్రీజనక్షేమము దక్షింపకొనుటకు తనసంతతికి మార్గదర్శినియగుటయును, తనకు [illegible] సర్వకార్యములయందు తోడునీడయు వర్తించుటకును నదియొకు విద్యనభ్యసింపవలెను. దేశరక్షణార్థమై ఆత్మరక్షణార్థము స్త్రీలు వ్యాయామ చేయుటకు నిజము గనుండవలెను. ఉద్యోగములవేక్షించి గృహమును శిశువులను పోషించి రావకార్యములనిర్వర్తిం మా అభిప్రాయము కావని రంగాచార్యులుగారు చెప్పిరి.

నిజాంరాజ్యము మహమ్మదీయ రాజ్యమని దినదినము ప్రబలుచున్న ప్రతికక్ష అధ్యక్షులవారాక్షేపించి కలిసిన నూతన రాజకీయసంస్కరణలు వినుర్పించిరి. అసంపూర్ణమైననకు అసంతృప్తికరములైనను, హిందువులకు బాహ్యస్వాతంత్ర్యము కొంత లభించునవని చెప్పవచ్చుననిరి. బహిరంగసభల సమావేశములనుగురించి విన్నపములతో యెట్టి సభలు రాజకీయ, వైదికసాంప్రదాయ సభలో వివరింపబడవలెననిరి. అందువల్ల ప్రభుత్వమువారికి సభలపై భిన్నభావముదయించినయెడల విశ్వాసపాత్రులుగా మనమ్ముట. [illegible] నిర్ణయముకు యనుమతికావలెనుటవల్ల కథా [illegible]

[ఇంకా ఉన్నది]

నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభ

ఓరుగల్లు జిల్లా కార్యకారిణీ సమావేశము

మధిర, ఆషాఢ ౧౩

ఇటీవల నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభయొక్క (ఓరుగల్లుజిల్లా) కార్యకారిణీసంఘమువారు సభ సమావేశమై ఈక్రింది తీర్మానములను ప్రకటించినారు:—

వరంగల్ జిల్లాలోని సత్యాగ్రహ మొదలిడి కారాగారమును నలంకరించినట్టియు ఆంధ్రమహాసభ కార్యకర్తయునగు శ్రీ మద్దికుంట జనార్దనగారి ఆకస్మిక మరణమునకు ఈకమిటీవారు విచారము వెల్లిబుచ్చుచున్నారు. వారికుటుంబమునకు తమ గాఢ సానుభూతి తెల్పుచు కీర్తిశేషులైనవారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థించుచున్నారు.

౧౩౫౨ ఫ. నుండి ౧౩౫౨ వరకు అయిన రూ ... ఆదాయవ్యయములను, కార్యదర్శి ప్రవేశపెట్టగా అంగీకరించబడినది. కార్యదర్శికి ముందు లెక్కలుంచు విషయములో స్వల్పముగు సూచనలు చేయబడినవి.

జిల్లాకమిటీ నిర్వహించవలసిన కార్యప్రణాళికను ఆచరణలోనికి తెచ్చుటకు అవసరమగు ౧౩౦౦ రూపాయల ఆదాయవ్యయముల అంచనాను ఉపసంఘము తయారుచేయగా కార్యదర్శి దానిని ప్రవేశపెట్టెను, కమిటీచే ఏకగ్రీవముగా అంగీకరించనైనది. నిధిని సమకూర్చుటకు పదిమందితో గూడిన ఒక ఉపసంఘము రెండునెలలలోగా ఈనిధిని సమకూర్చగలందులకై ఏర్పాటుచేయనైనది.

జిల్లాకమిటీ ఉపనియమావళిని ౫౦౦ ప్రతులు అచ్చువేయించుటకు కార్యదర్శికి అధికారమీయనైనది.

జిల్లాకమిటీ కార్యాలయమునకు గోలకొండ పత్రికను తెప్పించ కార్యదర్శి గారికి అనుమతియీయనైనది.

వల్లభాపట్టి సంఘమువారు ౧౦౧ ప్రాథమిక సభ్యుల చేర్చి ఖాతాపట్టికను వారివల్ల వసూలయిన సభ్యత్వరుసుములో నాల్గవభాగమును జిల్లా కార్యాలయమునకు పంపినందున ఆ సంఘమును పట్టి సంఘముగా అంగీకరించనైనది.

స్థానికకమిటీల కార్యదర్శులను (ఖుర్దాదు, తీరు) నెలల (చైత్ర, వైశాఖ) ఆదాయవ్యయములను కార్యక్రమనివేదికలను ౩౦—౧౦ లోగా జిల్లా కార్యాలయమునకు పంపవలసినదిగా కోరనైనది.

రాబోవుసమావేశము యెల్లెందు తాలూకాలో జరుపుటకై శ్రీ నెల్లూరు రాఘవరావుగారును, శ్రీ ... లక్ష్మీనారాయణగారును ఆహ్వానించగా అంగీకరించనైనది.

ఆహారధాన్యముల సమస్య విషయములో జిల్లాకమిటీకు సూచనలచేయుటకై ఏర్పడిన ఉపసంఘము వారు వారిసంపూర్ణనివేదికను యీ సమావేశమున సమర్పించిరి. పిదప దశమాంధ్ర మహాసభ ౧౦ తీర్మానమును దృష్టియందుంచుకొని జిల్లా ప్రత్యేక పరిస్థితులబట్టి కేంద్రసూచనల ఆచరణయోగ్యమగు కార్యప్రణాళికను సిద్ధముచేయుటకై తిరిగి యీదే ఉపసంఘమును కోరనైనది.

ఈసమావేశముయొక్క ఆతిథ్యభారము వహించి తగుసౌకర్యములచేకూర్చిన శ్రీయుతులు ... నారాయణగుప్త, కోనావిశ్వనాథం, కొండపల్లి శేషగిరిరావుగారలకును తదితర ప్రముఖులకును యీ కమిటీవారు కృతజ్ఞతాపూర్వక వందనములర్పించనైనది.

ని. రా. ఆంధ్రమహాసభ
ఓరుగల్లుజిల్లా కమిటీ కార్యదర్శి.

ఆంధ్ర ప్రాంతీయ హిందూ మహాసభాహ్వాన సంఘాధ్యక్షుని నుండి సమాధానం కోరుట

ని. రా. ఆంధ్రమహాసభ ఆత్రాఫుబల్దా, బాగా ... జిల్లా సంఘమునకు కోశాధికారి ... గారు, శ్రీయుత్ జే. శేషలక్ష్మయ్యగారు ఆంధ్ర ప్రాంతీయ హిందూమహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షులుగా వున్నవీ సందర్భములో, ఏడవ ఆంధ్రమహాసభ తర్వాత (౧౪)వ మహాసభవరకు ... నాడు స్థాయీ సంఘ కార్యకారిణీసభవారు, ఆంధ్ర మహాసభ కార్యకర్తలు మతిపాక్షికసంస్థలతో సంబంధముంచుకొనరాదని చేసినతీర్మానము జ్ఞాపకము చేయుచు, వారుచేసినదానికి సమాధానమివ్వమని కోరనైనది. మా కార్యాలయమునకు సమాధానమింత వరకు అందలేదు. మా కార్యకర్తలు, మరియు ఇతరప్రజలకు సందేహము కలుగకుండుటకై ఈవిషయము ప్రకటించుచున్నాము.

ము. చెన్నారెడ్డి కార్యదర్శి.

భూమి పన్ను మాఫీ

(ఒ. వి.) ౧౫—౫—౫౨ ఫ.

సాలిగౌరవరము నల్లగొండ తాలూకా ... తారీకున ఇచ్చట విపరీతమైన శిలావర్షముకురిసి తాకీదైనట్లు నష్టపడినందువల్ల ప్రభుత్వమువారిలో మొరపెట్టినందున సుమారు (౨౫౦) యకరములకుగాను (౭౩) యకరములకు మాఫీ యిచ్చిరి.

జై విల్లీ

ఆంధ్రుల కొక మనవి

ఆంధ్రేతరభాషలలో అనగా హిందీ, మరాఠీ, గుజరాతీభాషలలో సర్వసామాన్యులు ఏసంకోచము లేకుండ కొన్నిఅణాల మూల్యములో సత్యార్థప్రకాశమును కొని లాభమును పొందుచున్నారు. ఇట్లు బుద్ధిదయానందుని సత్యార్థప్రకాశము ప్రతి గృహములలోచేరి ఆర్యసమాజ సిద్ధాంతముల ప్రచారము గావించుచున్నది. ప్రచారమునకై ఇదియొకటి వంటి ఉత్కృష్టమైనమార్గము ప్రజ్ఞులు విచారించగలరు. సత్యార్థప్రకాశము వెల హిందీభాషలో ఒకఅణాలు, గుజరాతీలో ౫అణాలు, మరాఠీలో ౭అణాలు, మన తెలుగున మూడురూపాయిలు ఈ మూడురూపాయిలు కర్చుపెట్టి ఏ సామాన్యవ్యక్తి కొని లాభమునుపొందగలదు? మంచి స్థితిలో నున్నవారికే ఈమూడురూపాయిలు వెల ఎక్కువగా తోచినపుడు సాధారణ మానవునికి కఠినము, ఇట్టి పరిస్థితిలో హిందీ, గుజరాతీ, మరాఠీ భాషాభిమానులు స్వామిదయానందుని ఈ మూల్యగ్రంథమును తగునంతతక్కువధరలో సర్వసామాన్యులు కొని లాభమును పొందగలందులకై తగు ధనసహాయము చేసి స్వల్పవెలలో చిక్కునట్లు చేసినారు. ఇట్టిదశలో మనఆంధ్ర ఆర్య దానవీరులు ఉదాసీనులై వుండుట ఉచితముగాదు.

స్వల్పధరలో సత్యార్థప్రకాశము దొరుకు మాటను దూరముగానుంచినను ఆ మూడురూపాయిల వెలపెట్టినను సమయానికి ప్రతులు చిక్కుటలేదు. ఇందుమూలమున ఆర్యసమాజము, మరియు వైదిక ధర్మప్రచారమునకు ఎంతహాని కల్గినదో వేరుగా చెప్పనవసరములేదు. ఈవిషయమునే దృష్టిలోనుంచి శ్రీయుత శివలాల్‌గుప్తగారు గుజరాత్ ప్రాంతపు నివాసులైనను, మాతృభాష గుజరాతి యైనను ఎట్టిప్రాంతీయ భేదముగాని, భాషాభేదము లేకుండ ఉదారచిత్తులై ఆర్యసమాజ సేవయే తన జీవనోద్దేశ్యముగా భావించి తెలుగు సత్యార్థప్రకాశమును అచ్చువేయించుటకై జరిగిన నిజామాబాదు ఆర్యకాన్ఫరెన్సులో (౧౦౦౦) వేయిరూపాయిలు యిచ్చుటకై వాగ్దానముచేసినారు. ఇందులకై ఆంధ్రార్యులు వీరికి ఎన్ని ధన్యవాదము లొసగినను తక్కువయే. వెంటనే ఆర్యదానవీరులకు ఇది ఒక ఉదాహరణము. కావున ధనవంతులైన ఆంధ్రదానవీరులు ఈకర్తవ్యమునెరిగి తగు ధనసహాయము చేసినచో తెలుగు సత్యార్థప్రకాశము కూడా స్వల్పధరలో విక్రయించబడగలదు. పరమేశ్వరుడు వారికాబుద్ధి నిచ్చుగాక!

తోట యాదగిరి, ఆర్య.

గ్రామ పునరుద్ధరణము

నల్లగొండ

గ్రామస్థులకు క్షేమము కలిగించవలెనని మ. ఘ. నిజాంసర్కారువారు "గ్రామపునరుద్ధరణము" ను ఆవశ్యకమైన సంస్థలను కొన్నిజిల్లాలలో స్థాపించి ప్రభుత్వోద్యోగులవలన నడుపుచున్నారు. ఇందుకై వ్యయముకూడా బాహుళ్యముగా వ్యయపరచబడుచున్నది. పైశాఖను ఇక్కడి జనప్రదముగా నడిపించుటకు కాంపరనుభవశాలురుకూడా ప్రజాహిత దీక్షవహించి ఉచితముగా పనిచేసిన రైతుల కధికలాభము చేకూరును. ప్రభుత్వము వారి యాదరణము, సకాలములయందు సహాయమును అత్యావశ్యకము. శ్రీ అన్వర్ తాలూకాదారు గారికీవిషయములో కొన్నియంశములను వ్రాసియున్నాను. వారిసలహాకై నిరీక్షణ. జనోపయోగ నిర్మాణశాఖలో పనిచేసి వేతనము సంపాదించి, ౩౨ సంవత్సరముల ఉద్యోగకాలమునందు రైతుల హితముగోరి సేవచేసియున్న, నల్లగొండతాలూకా అన్నారుగ్రామములో కొంత భూవసతికలిగియున్నాను. నాయనుభవమును సార్థకము చేయ నిశ్చయించితిని, గతఅర్దిబెహేష్తునెల మూడవవారమునందు శ్రీ సుబేదారు నవాబు గొల్కొండగారి యాధిపత్యమున "నల్లగొండ జిల్లాకాన్ఫరెన్సు" సమావేశమైనపుడు జిల్లాప్రభుత్వోద్యోగుల సహాయమున్నయెడ గ్రామపునరుద్ధరణకార్యమును అన్నారునుండి సాధ్యమైనంతవరకు నడిపించెదనని విన్నవించితిని. అనుపై శ్రీవారు సమ్మతించిరి కార్యానుకూలమునకై యీక్రింది గ్రామముల సముదాయమును గూర్పదలచినాను — అవి ౧ సాలిగౌరవరము, ౨ పుట్టాపూర్, ౩ పెర్కకొండవరము, ౪ వల్లాల, ౫ ఆకవరము, ౬ వీటికి కార్యక్రమము జరుపు మధ్యస్థానము అన్నారు. పైయారు గ్రామములయొక్క నైసర్గిక సంపత్తు వాటివృద్ధికి మంచియవకాశము కల్గించును. ఇట్టి సముదాయములో సాలిగౌరవరము ప్రాజెక్టుకు సంబంధించిన రెండు గొప్ప తటాకములును కొన్నిసామాన్యముగు చెరువులను కలవు. పెర్కకొండవరము గ్రామముతో నిజాంసర్కారువారి బ్రాంచి టపాఖానయును, కర్నాటి చినరామయ్య శ్రేష్ఠిగారి వడ్లగిర్నియును వున్నవి. అన్నారునుండి కొద్దిదూరములో హైదరాబాదు, మచిలీబందరు రోడ్డుపైన క్రీకల్లను గ్రామములో బ్రిటిషు సబ్ పోస్టాఫీసును, నిజాంసర్కారువారి టపాఖానయును వున్నది. సాలిగౌరవరము, మాధవరము రెండు గ్రామములనుండి సన్నమైన మంచి బియ్యము హైదరాబాదు, సికిందరాబాదు పట్టణములకు ఎగుమతిచేయబడుచున్నది. పై గ్రామములయందు కొన్నిటిలో ప్రత్తి పండించు రేగడి భూములున్నవి. రైతులు భుజించు ధాన్యములు సజ్జలు, జొన్నలు, వరి ఒకరీతిగా పండుచున్నవి. ఈసౌకర్యములను దృష్టిలోనుంచి "గ్రామపునరుద్ధరణ" రంగమునందు ఈక్రిందుగా జూపిన ప్రణాళికను కార్యరూపములో పెట్టుటకై యాచించి ప్రభుత్వమువారికి తెలిపినాను. ఎంతవరకు ఆమోదించుదురో చూడవలసియున్నది. — ౧ గ్రామపంచాయతి, ౨ మద్యపాననిరోధము, ౩ హరిజనవుద్ధతి, ౪ ఆరోగ్యరక్షణము, ౫ తోటలు, నీటివసతులు, ౬ చేతిపరిశ్రమలు, ౭ ప్రాథమికవిద్య, ఈవివరములు విస్తరించి ముందుకు చర్చించెదను.

అన్నారు, ... } రా. వాసుదేవ మొదల్యారు.

ని. రా. ఆంధ్రమహాసభ

స్థానిక కమిటీ ఎన్నికలు.

[illegible]

కొండా వెంకటరంగారెడ్డి,
అధ్యక్షుడు.

[illegible]

నిజాంరాష్ట్రాంధ్ర భట్ట బ్రాహ్మణ ప్రత్యేక సమావేశము.

[illegible]

శ్రీమాన్ పండిత ద్వారం వెంకటస్వామినాయుడు ... అధ్యక్షులు.

" కండా రామరాజుగారు కంట్రాక్టర్ ఉపాధ్యక్షులు.

" ద్వారం సి. యం. బాలరాజుభట్టుగారు కార్యదర్శి.

" కొలరిస్త రాజుగారు ప్లీడరు, సహాయకార్యదర్శి.

" తంగెళ్ళ సుబ్బయ్యరాజుగారు, కోశాధ్యక్షులు.

[illegible]

సి. యం. బాలరాజుభట్టు,
కార్యదర్శి.

[illegible]

ఆంధ్రమహాసభకు ఆంధ్రభాషాభివృద్ధిపై అశ్రద్ధ

[... వ. పేజీ తరువాయి]

... మహాపురుష స్మారకోత్సవములకు, దేవోత్సవములకు కూడ అనుమతి పొందవలసివచ్చుచున్నదిరి. మార్గమును నిరోధము విషయమై వారు ప్రతినార్ధనలో సాధారణముగా మసీదు కనిపించుటవల్ల హిందువులుఉత్సవములకు మార్గము దొరకకపోవుననిరి. శిథిల దేవాలయాల పునరుద్ధరణకు నూతనాలయాల స్థాపనకు ప్రభుత్వమునుండి అవసరమువానికి ఆక్షేపణ తెలిపిరి. వ్యాయామశాలల స్థాపనకు ... ప్రభుత్వ ... నిబంధనల ... తెలిపిరి. ప్రభుత్వమువారు వ్యాయామశాలలను, సైనికశాలలను స్థాపించవలెననికోరిరి. ... లోకల్ బోర్డులు మునిసిపాలిటీలయందును, ప్రభుత్వశాఖలకు ఏర్పడిన స్టాట్యూటరీ అడ్వైజరీ కమిటీలయందును సగము మంది మహమ్మదీయులను, సగమునుండి హిందువులను సభ్యులుగ చేర్చుపద్ధతి నాక్షేపించిరి. ఇట్టి కమిటీలవలన లాభము లేకున్నను ... హిందూప్రజామండలి ... హిందూ ప్రతినిధులను ఈ కమిటీలయందు చేరుటకు అనుమతి ... [illegible]

[illegible]

క్రొత్తవైస్రాయిగారి నియామకముపై అభిప్రాయములు

క్రొత్తవైస్రాయిగ భారతదేశానికి సైనికాధికారిని నియోగించుటకు కారణము బ్రిటిషుమంత్రివర్గము ఈశుద్దికి ... రాజకీయవేత్త నెవరినిగాని ఆకర్షించ లేకపోవుటయే యైయుండవచ్చునని పండిత హృదయనాథ కుంజ్రూగారు అనుచున్నారు.

భారతదేశానికి స్వాతంత్ర్యమీయవలెనని అన్ని దేశాలవారలును గుర్తించునట్లుచేయుటకు సిద్ధపడియున్న సంస్థవారు జానుఅరితేదినాటి ఒక ప్రకటనలో వావెల్‌గారి నియామకము భారతదేశంలో కఠినపరిపాలనము జరుగుననుటకు గుర్తుఅని చెప్పిరి. భారతజాతి ప్రజాస్వామ్యపక్షముపై పరిష్కరించుపిమ్మట ... గుర్తుఅనికూడ చెప్పిరి. భారతదేశానికి స్వాతంత్ర్యమునిప్పించుటకై సంయుక్తరాజ్యములవారి ... కలిపిపనిచేయవలెనని ఆసంస్థవారు ... కోరిరి.

ముస్లింలీగువారి వార్తాపత్రికయగు డాన్ అను దానిసంపుటములో "చర్చింగారికై నిర్వహించుచుండ కొరకు ... గారు వచ్చినారు" అని చెప్పబడినది.

డాక్టరుమూంజీగారి ఉపన్యాసము

అధ్యక్షోపన్యాసానంతరము డాక్టర్ మూంజీగారుపన్యసించుచు తెలుగుభాషామాధుర్యమును మెచ్చుకొనిరి. ... మహాసభవారి ఆహ్వానముపై మహాసభాకార్యక్రమమును తిలకించుటకును హైదరాబాదు ఆంధ్రప్రాంతీయ హిందూమహాసభవారిసమస్యలను వారలతో కలిసి చర్చించుటకు వచ్చితినని తెలిపిరి. హిందూస్థానము హిందువులదేననియు, హిందువులిక్కడ అనాదిగ నివసించుచున్న ... అనియు, హిందూస్థానమును మొగలాయీలు ఆక్రమణలు ... చేయవచ్చునుగాని వారలీదేశపువారలు కానేరరనియు, ఎన్ని దెబ్బలను తిన్నను హిందువులు నిలిచియున్నారనియు చెప్పిరి. ఇప్పుడుయుద్ధము బ్రిటిషు సామ్రాజ్యమునకై జరుగుచున్నయుద్ధమైనను బ్రిటిషువారిసహాయుద్ధప్రయత్నాలకు హిందువులు తోడ్పడుచున్నారనియు, ఏలయనగా ఒకవేళ బ్రిటిషువారువెళ్లిపోయినను హిందువులు ఇతరఫాసిస్టుల దండయాత్రలను, దేశములోని దుష్టులదౌర్జన్యములను ఎదుర్కొని పోరాడుటకు శక్తిగలిగియుండవలెననియు, అందుకు హిందువులు ఎక్కువగాఇప్పుడు సేనలో చేరి పోరాటము నేర్చుకొనవలెననియు, హిందూమహాసభవారు ఇప్పుడుసేనలో హిందువులను ముసల్మానులను, వారిజనసంఖ్యప్రకారము చేర్చుకొనవలసినదని కోరియున్నారనియు, ఇట్లుజరిగినచో సేనలో ... లక్షలహిందువులును, ... లక్షల ముసల్మానులును అగుదురనియు ఇంగ్లాండులో సత్రమసేనను తోడుగా సివిల్ గార్డులున్నట్లు, ఇండియాలోనూ హిందువులుఏర్పాటు ... [illegible] ... దూయువకులకు ... గోర్ఖాలు ... నవారు నేర్చుకొనవలెననియు ... సత్రమసేనలకును ... తమఉపన్యాసములో చెప్పిరి. తుదకువందేమాతరం గీతముతో అపూటకు సమావేశము ముగిసెను.

చందా వివరాలు
సంవత్సరము చందా 2 పకు రూపాయలు
ఆరునెలలకు ,, 3-౦౦-౦ ,,
బ్రిటిషిండియాలో సంవత్సరం చందా రూ॥ ...
విడి ప్రతిక ౦ ౧-౨
పాత పత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISFMENT

Volu 18 — No 16 | Published on every Monday and Thursday Hyderabad Dn | 1—7—1943

అమెరికాలో సరకులఉత్పత్తితగ్గుట

అమెరికాలో నేసలుకుపనికివచ్చు సరకులఉత్పత్తి ... [illegible] ... ఉత్పత్తి ఏప్రిలునెలలో ... [illegible] ... ముఖ్యమైనవియున్నవని ... [illegible]

నిజాంరాష్ట్ర మహాసభ మీదనోటు గ్రామ సంఘస్థాపన.

[illegible]

రామిరెడ్డి జానకిరామయ్య,
[కార్యదర్శి, ...]

[illegible]

ఖమ్మం తాలూకా కమిటీ ఎన్నికలు నిలిచిపోయినవి.

...ఖమ్మం తాలూకా కమిటీ ఎన్నికలు ... ప్రకారము మరల నిలచిపోయినవి.

శ్రీ బాలసరస్వతి ఆంధ్ర భాషా నిలయము

(అఫజల్ గంజు. ... హైదరాబాదు దక్కన్)

[illegible]

కస్తూరి సీతారామరావు
గౌ॥ కార్యదర్శి.

...

[illegible] హైదరాబాదునకు ... వచ్చినారు.

ప్రధానమంత్రి ... [illegible]

[illegible]

ఆయుర్వేదము

దేశములో ఔషధములు సంగ్రహించుటచాలా కష్టముగా యుండెను. ఎందుకనగా ధరగల ఔషధములు మరియు కొద్దిఖర్చుతో ఓషధులచే ఔషధములు తయారు చేయబడినవి సంగ్రహణము మామూలీ పనికాదు నగరములోని వైద్యమహాశయులు హైదరాబాదు బయటి ఫార్మసీలనుండి ఔషధములు తెప్పించి రోగులకుఅందిచ్చుచుండిరి. కానియిప్పుడు

వాసుదేవఆయుర్వేద ఫార్మసీ

స్థాపన అయినప్పటినుండి చాలావెలగల ఔషధములు,భస్మములు ద్రావకములు,షర్బతులు మొదలగునవి సుభముగా సంగ్రహించబడును.

మేనేజరు:-

వాసుదేవ ఆయుర్వేద ఫార్మసీ, లిమిటెడ్

షాహార్ ఉస్మానీ, తారుఆఫీసుయెదురుగా హైదరాబాదు-దక్కన్.
khan&sons)

ది రఘునాథ్ మల్ బ్యాంకర్

ఆబిదురోడు హైదరాబాదు-దక్కన్.
అన్నిరకముల బ్యాంకు వ్యవహారములు సరసముగ పద్ధతులలో జరుపబడును.
బ్రాంచీలు:- [illegible]
[illegible] హైదరాబాదు.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B. A., B.